# కిషోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాల ప్రణాళిక






ఐరాల మే 2 స్వర్ణ సాగరం

ఐరాల మండలంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాణిపాకం గ్రామ సచివాలయం నందు , సర్పంచ్ కే.ఎస్ శాంతిసాగర్ రెడ్డి, నాగవాండ్లపల్లి సర్పంచ్ శ్రీనివాసులు ,అధ్యక్షతన లో కిషోరి వికాసం – వేసవి శిక్షణా కార్యక్రమాల ప్రణాళిక ఆవిష్కరించి మొదటి రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా కిషోరి బాలబాలికతో పరిచయ వేదిక శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 11–19 మధ్య వయస్సు అత్యంత కీలకమైనది నేటి బాలలు రేపటి పౌరులు అని తెలియచేశారు, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, మహిళా పోలీస్ భవ్య రెడ్డి, పిల్లలు క్రమశిక్షణగా మెలగాలి తల్లితండ్రులను గౌరవించి నడుచుకోవాలి అని తెలియచేశారు, ఈ కార్యక్రమం లో కిషోరి బాలబాలికలు, మహిళా పోలీస్ భార్గవి, ఎఎన్ఎం నిర్మల,ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రసన్న, డిజిటల్ అసిస్టెంట్ జయంతి, వార్డు మెంబర్ సౌందరజన్,అంగన్వాడీ టీచర్లు, ఏపీఎం,వెలుగు సిసి, ఆశా వర్కర్లు పాల్గొని పిల్లలకు తగు సూచనలు సలహాలు ఇచ్చి తదుపరి శిక్షణా కార్యక్రమల గురించి తెలియచేశారు.

## పిడుగుపాటుకు 20 మేకల మృతి నష్టపరిహారం చెల్లించి బాధిత కుటుంబాన్ని ఆదుకోండి.. పీవీ శేషయ్య



కనిగిరి స్వర్ణ సాగరం మే 02

మే 2 అనగా ఈరోజు ఉదయం 6:15 నుండి 7:00 వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కనిగిరి ప్రాంతంలో కురిసింది. ఈ సందర్భంగా కనిగిరి మండలం పోలవరం పంచాయతీ నిమ్మమహేశ్వర పురానికి చెందిన దళిత కుటుంబీకురాలు నూకతోటి శివపార్వతి భర్త లక్ష్మయ్యకు చెందిన మేకల దొడ్డిలోని 20 మేకలు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. సమాచారం తెలిసిన వెంటనే సిపిఎం జిల్లా నాయకులు పీవీ శేషయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చనిపోయిన మేకల విలువ ఐదు లక్షల వరకు ఉంటుంది. ప్రతి మేక అమడ పిల్లలను ఈనడం ద్వారా కుటుంబానికి ఆర్థికంగా మంచి చేయూతగా తోడ్పడిందని ,ఈ రోజు పిడుగుపాటుకు మొత్తం 20 మేకలు చనిపోవడంతో తమకు బ్రతుకు దెరువు లేకుండా పోయిందని, అప్పుల పాలయ్యామని ఆవేదన చెందారు. తక్షణం చనిపోయిన మేకకు 25000 రూపాయలు వంతున 50% సబ్సిడీతో 5 లక్షలు రుణం అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులను సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు ఆలమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కిషోరి వికాసం బాలికా బంగారు భవిష్యత్తు పునాది

కనిగిరి స్వర్ణసాగరం మే 02



బాలికల ఉజ్వల భవిష్యత్తుకు 'కిశోరి వికాసం' కార్యక్రమం ఎంతో దోహ దపడుతుందని అంగన్వాడి కార్యకర్త దీపిక అన్నారు కనిగిరి సిడిపిఓ సరోజినీ ఆదేశాల మేరకు శుక్రవారం కనిగిరి మండలంలోని చాకిరాల అంగన్వాడి కేంద్రంలో వేసవిలో బాలికల కిషోర్ వికాస్ కార్యక్రమం మే 2 నుండి జూన్ 10 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ వికాసం ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశం అని ఆమె పేర్కొన్నారు.ఆడపిల్లల ఉజ్వలమైన, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు కిశోరి వికాసం పునః ప్రారంభం పునాది వేస్తుందన్నారు.బాల్యం నుంచి యుక్త వయసు వరకు ఎవరి నుంచీ మోసపోకుండా కిశోరి బాలికలు ఉండాలని కిషోరి బాలికలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సౌజన్య జ్యోతి నాగరత్నమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డీ కొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 2

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోనిజిల్లేడుపల్లి పంచాయతీ జె.కొత్తూరు గ్రామానికి చెందిన చంగల్ రెడ్డి, 70 సంవత్సరాలు వృత్తి– వ్యవసాయంఇతను తన గ్రామం నుండి నలగాంపల్లి సమీపంలో గల వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళుటకు తన గ్రామం నుండి బయలుదేరి గుడి ఎదురుగా నేషనల్ హైవే రోడ్డు పక్కన 7.00 గంటలకు బస్సు దిగి రోడ్డు దాటుతూ ఉండగా ఆ సమయంలో చిత్తూరు వైపు నుండి పలమనేరు వైపు వెళ్ళు KA 51 AD 5315 నెంబర్ గల వర్షా ట్రావెల్స్ బస్సు ను దాని డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి రోడ్డు దాటుతున్న చంగల్ రెడ్డి ని గుద్దడంతో ఆయనకు బలమైన తల గాయం తగిలి చికిత్స కోసం చిత్తూర్ ప్రభుత్వ తీసుకెళ్లడం జరిగింది. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 8.23 గంటలకు చనిపోవడం జరిగింది.ఈ కేసును బంగారుపాళ్యం ఎస్సై టి. ప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు బంగారుపాళ్యం సీఐ కత్తిశ్రీనివాసులు తెలిపారు

## "సమాజంలో కుల వ్యత్యాసాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం"

### సమతామూర్తుల జయంతుల సభలో వక్తలు



నెల్లూరు స్వర్ణసాగరం మే2

సమాజంలో కుల అసమానతల నిర్మూలనకు సమిష్టి కృషి ఎంతో అవసరమనివక్తలు పేర్కొన్నారు.సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన సమతామూర్తుల జయంతుల సభలో వక్తలు పేర్కొన్నారు.విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పరుశురాం, వేదిక కార్యవర్గ సభ్యులు కోదూరు సత్యం ఎస్సీ ఎస్టీ బీసీ నేత కుడుముల సుబ్బారావు తమ తమ సందేశాలలో సమతామూర్తుల త్యాగాలను వారు సమాజానికి అందించిన సేవలు కులతత్వ నిర్మూలనకు కృషి మున్నగు విషయాలనుకూలంకషంగా వివరించారు. ఈ సమావేశానికి 200 మంది హాజరైనారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోళ్ళ కేశవులు మోవిడి శ్రీనివాసులు లక్ష్మీనారాయణ పోలయ్య జయప్రకాష్ దాసరి రాజేంద్ర మన్నెం భవానమ్మ సీనమ్మ నిరోష మల్లికార్జున్ నగేష్ బాబు కోవూరు తోటపల్లి గూడూరు నెల్లూరు మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బంగారుపాళ్యం మండల వైఎస్సార్ పార్టీ యువత అధ్యక్షులు గా మొగిలి గజేంద్ర

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 2



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల వైఎస్ఆర్ పార్టీ యువత అధ్యక్షులు గా మొగిలి పంచాయతీ మాజీ ఎస్సి సెల్ అధ్యక్షులు త్యాగరాజులు కుమారుడు గజేంద్రను నియమించినట్లు వైఎస్సార్ పార్టీ కార్యాలయం శుక్రవారం ప్రకటించింది తనకు మండల యువత అధ్యక్షులు గా పదవి రావడానికి కారకులైన మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి,పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, రాష్ట్ర పాలఏకిరి సంఘం అధ్యక్షులు ఎం బి కుమార్ రాజా పార్టీ నాయకులు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు

# కిశోరి వికాసం.. బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

కనిగిరి స్వర్ణ సాగరం మే 02

కిశోర వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామని ఐసిడిఎస్ కనిగిరి ప్రాజెక్ట్ అధికారి సరోజిని అన్నారు.శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం నందు ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో కిశోర వికాసం శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో కిశోర వికాసం కార్యక్రమం మే 2నుండి జూన్ 10 వరకు 11 నుంచి 18 ఏళ్ల బాలికలు చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్ర మాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.బాలికల్లో ఆత్మం క్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగా హన కల్పించనున్నట్టు తెలిపా రు. నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకో వడం, యోగా, శారీరక వ్యా యామాన్ని ప్రోత్సహి ంచడం తదితరాలపై శిక్షణ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి,మహిళా పోలీస్ అనూష, ఎ ఎన్ ఎం వి. శైలజ,సర్పంచ్ దమ్ము వెంకటయ్య,బంగారు బాల్యం సభ్యులు,గుడ్ హెల్ప్ రమేష్ బాబు,మెప్మా ఆర్ పి లు మస్తాన్ బి, మల్లేశ్వరి, సుజాత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## ఇందిరమ్మ సర్వే పారదర్శకత





### – పట్టణ అధ్యక్షుడు సుమేర్ జైన్

స్వర్ణసాగరం డోర్నకల్ మే 02

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్ అన్నారు.శుక్రవారం గెజిటెడ్ ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర రావు,వార్డ్ ఆఫీసర్ పుష్ప ఇందిరమ్మ సర్వే నిర్వహించారు.అర్హులను గుర్తించి నమోదు చేశారు.ఈ సందర్భంగా సుమేర్ జైన్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం పారదర్శకత పాటిస్తూ ఇండ్లు లేని నిరుపేదలకు గూడు కల్పించుటకు కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖాదర్ బాబా,మల్లం అనిల్, శంకర్,నాగరాజు,ఫరీద్,ఏపూరి రమణ తదితరులు ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా పూజలు



కాణిపాకం మే 2 స్వర్ణ సాగరం

శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఆలయంలోని కళ్యాణ వేదిక నందు శుక్రవారంశ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా అత్యంత వైభవంగా పూజలు నిర్వహించడం జరిగింది, శ్రీ ఆదిశంకరాచార్యుల చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి వారి గురించి ఉపన్యాసం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, అర్చకులు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డుగ్రహీత పొన్న యుగంధర్ కి ఆత్మీయ సత్కారం



ఐరాల మే 2 స్వర్ణ సాగరం

ఉత్తమ అవార్డు గ్రహీత కొన్న యుగంధర్ కి ఆత్మీయ సత్కారం. శుక్రవారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ , గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్ కి అవార్డ్ వచ్చిన సందర్భంగా ఆయనకి చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో, పూల చైతన్య తమ బృందంతో చిత్తూరులో దుశ్యాలవతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎం. మహేష్ స్వేరో మాట్లాడుతూ పొన్న యుగంధర్ సేవలు,పోరాట పటిమ ,ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం చేసే కృషి అభినందనీయమని ఆయనకి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రావాలని, ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే యుగంధర్ లాంటి మంచి నాయకులు ఈ సమాజానికి చాలా అవసరమని ఆయన సేవలు జనసేన పార్టీకి రెట్టింపు స్థాయిలో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవ, సాయి, కిషోర్,వీకోట మండల అధ్యక్షులు మహేష్ బాబు, యువరాజ్ స్వేరో, బబ్లూ, చందు తదితరులు పాల్గొన్నారు.

